# <u>పత్రికా ప్రకటన</u>

తేది: 21.08.2017

## <u>ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహనాల తనికీలు</u>

ది. 20. 08. 2017 తేదిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ గారి ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని వివిద కూడళ్ళనందు ట్రాఫిక్ పోలీసు అదికారులు రాత్రి 10.00 గంటల నుండి 12.00 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహనాల తనికీలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని 1) పాములకాలువ, 2) చిట్టి నగర్, 3) ప్రకాశం బ్యారేజ్, 4) వారది, 5) పిసిఆర్ జంక్షన్, 6) వెటర్‌నరీ జంక్షన్, 7) ఎన్‌టిఆర్ సర్కిల్, 8) తాడిగడప 100 ఫీట్ రోడ్, 9) రామవరప్పాడు రింగ్, 10) కంకిపాడు, 11) ఎనికేపాడు, 12) కండ్రిక, 13) బుడమేరు జంక్షన్, 14) పడవలరేవు సెంటర్, 15) ఫుడ్ జంక్షన్, 16) రైల్వే స్టేషన్‌లవద్ద రాత్రి 10.00 గంటల నుండి 12.00 గంటలవరకు ట్రాఫిక్ అధికారులు మరియు సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహనదారులకు నిర్వహించడం జరిగింది.

వాహన తనికీలలో భాగంగా సరైన రికార్డు లేని 112 వాహనాలను సీజ్ చేయగా వాటిలో 95–మోటారు సైకిల్స్, 13–ఆటోలు, 3–కార్లు, 1–లారీని స్వాదినం చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.డి.సి.పి శ్రీ టి.నాగరాజు గురు, ట్రాఫిక్–1 ఏ.సి.పి శ్రీ టి.మురళీకృష్ణ గారు, ట్రాఫిక్–2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్–3 ఏ.సి.పి శ్రీ ఎమ్.వెంకటేశ్వర్లు గారు, మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --